ప్రజాశక్తి

మంగళవారం 5 సెప్టెంబర్ 2023

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ప్రభుత్వం 'గురుదక్షణ'..!

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోవత్సం సందర్భంగా గురువులకు దక్షణ ఇచ్చింది. నూతన విద్యా విధానంలో భాగంగా ఉపాధ్యాయులను తగ్గించుకునే పనిలో ప్రభుత్వం ఉంది. ఇటీవల విద్యార్థుల శాతం తక్కువ ఉన్న పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పిఇటి పోస్టులను పక్కనపెట్టినట్లు తెలిసింది. 138 మందికి తక్కువగా ఉన్న పాఠశాలల్లో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లా వ్యాపితంగా 31 పాఠశాలల్లో ఈ ప్రక్రియ సాగినట్లు తెలుస్తోంది. సర్దుబాట్లు తరువాత 21కి తగ్గిందని తెలుస్తోన్నా ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా చేస్తుంది.కౌన్సెలింగ్ ద్వార బదిలీలు జరగాల్సి ఉండగా, ఓ ఉన్నతాధికారి ఆదేశాలతో వాట్సాఫ్ సమా చారంతోనే జిల్లా వ్యాపితంగా 40 మంది వరకు జరిగినట్లు తెలుస్తోంది. అధికారులు విషయాలు బయటకు రాకుండా చూస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా సాగుతోన్న వేళ, ప్రభుత్వం ఇలాంటి చర్యలతో ఉపాధ్యాయుల్లో అలజడి నెలకొంటుంది.

- -138 మంది కంటే తక్కువ విద్యార్థులుంటే..
- -హెచ్ఎం.పిఇటిలకు మంగళం
- -40మంది అక్రమ బదిలీలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం ప్రతేడాది సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సం నిర్వహిస్తుంది. ఏడాదంతా విద్యార్థులకు ఉత్తమ సేవలందించి, విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేస్తారు. జిల్లాల్లోని ఉపాధ్యాయులంతా ఎంతో ఘనంగా ఈ కార్యక్రమం

జరుపుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతేడాది ఉపాధ్యాయులను ఇబ్బందులు పెట్టే కొత్త కొత్త జిఓలు తీసుకొస్తుంది. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, నాడు,- నేడు చేపడుతుంది. మంచి తరగతి గదులు, మరుగుదొడ్లు, వాతావరణ , మంచినీరు వంటి సదుపాయాలు కల్పి స్తున్నారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మార్చుతున్నామని చెబుతున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలను దెబ్బతీసే ప్రక్రియ చేపడుతున్నారు. అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల కొరత ఉంది. ఈ కారణంతో కొన్ని చోట్ల విద్యార్థుల శాతం తగ్గుతోంది. దీనిని ఆసరా చేసుకొని ఉపాధ్యాయుల పోస్టులను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల 138 మంది విద్యార్థుల కన్నా తక్కువ ఉన్న ప్రతి పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు, పిఇటిలను పక్కన పెడుతున్నారు. ఈ పోస్టులను అక్కడ నుండి తీసేశారు. ప్రభుత్వం అదికారికంగా 31 పాఠశాలను డిలెట్ చేసింది. సర్దుబాట్లు చేసిన తరువాత 21 మంది పోస్టులను పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. వారికి ఇతర పాఠశాలలకు బదిలీ చేశారు.ఆయా పాఠశాలల్లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయుడిని ఈ రెండు బాధ్యతలు అప్పగిం చినట్లు తెలుస్తోంది. అంతంత మాత్రంగా ఉన్న పాఠశాలల్లో ప్రధానమైన ఇద్దరు ఉపాధ్యాయులకు మంగళం పలకడంతో పాఠశాల పరిస్థితి మరింత దారుణంగా మారుతా యని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆందోళన

తరువాయి 2లో..

నెల్లూరులో ప్రదర్శనగా వెళ్తున్న సిపిఎం నాయకులు

కదం తొక్కిన జనం

వార్త 2లో..



ప్రభుత్వం 'గురుదక్షణ'..!

మొదటి పేజీ తరువాయి

చెందుతున్నారు. విద్యార్థుల శాతం తగ్గితే, కారణాలు అన్వేషించి, పెంచుకోవాల్సిన ప్రభుత్వం ఇలాంటి చర్యలు సరికాదని విమర్శలు వస్తున్నాయి.

31 పాఠశాలల్లో డిలెట్ చేశారా..?

రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇచ్చిన డిలెట్ జాబితాలో 31 పాఠశాలలను చేర్చారు. ఇందులో 1. అనంతసాగరం మండలం జెడ్‌పిటిహెచ్ఎస్ గుడిపాడు, 2. ఆత్మకూరు (మురుగళ్ల) దుత్తలూరు (ఏరుకొల్లు, రాచవారిపల్లి) 3. కలిగిరి (కుమ్మరకొండూరు) కొండాపురం (ఇస్కదామెర్ల, మర్రిగుంట,) పొదలూరు (నావూరు) వరి కుంటపాడు (నార్త్ కొండాయపాళెం, జడదేవి,) వెంకటగిరి (పెట్లూరు, వల్లివేడు) అనంతసాగరం (వెంగం పల్లి, కామిరెడ్డిపాడు) చిట్టమూరు (యకసిరి, ఈశ్వరవాక) డక్కిలి (వడ్లంపూడి) గూడూరు (అయ్యవారిపాళెం) మర్రిపాడు (చిలకపాడు, కదిరినాయుడుపల్లి, పొంగూరు) సైదాపురం (ఎ. మాదూరు) వరికుంటపాడు (తూర్పు, రామ్‌పిడిల్లా) ఆత్మకూరు (అప్పారావుపాళెం) బోగోలు (ముంగమూరు) చేజర్ల (తూర్పుపల్లి) నాయుడు పేట, (పుదూరు) పెళ్లకూరు (రోసనూరు రాజుపాళెం) టిపి గూడూరు (చిన్నచెరుకూరు) వాకాడు (బాలిరెడ్డిపాళెం) చిల్లకూరు (బల్లవోలు) ఉన్నాయి. ఇందులో ఎన్ని పాఠశాలల్లో ఈ ఉత్తర్వులు అమలయ్యాయో అధికారులు స్పష్టం చేయడం లేదు.

అక్రమ బదిలీలు..!

రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ బదిలీలు కౌన్సెలింగ్ ద్వార చేపడుతుంది.. ప్రభుత్వ పెద్దలు, విద్యాశాఖలో కొందరు ఉన్నతాదికారుల జోక్యంతో అక్రమంగా బదిలీలు సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. 40 మందికి కేవలం వాట్సాఫ్ మేసేజ్‌ల ద్వార జిల్లా అదికారులు పోస్టింగ్‌లు ఇచ్చారని ప్రచారం సాగుతోంది. ఇప్పటి వరకు 16 మంది జాయిన్ అయ్యారని తెలుస్తోంది. ఎలాంటి రాజకీయ, సిఫార్సులు లేకుండా, పనిచేస్తున్న ఉపాధ్యాయులను పక్కన పెట్టి, అక్రమ మార్గంలో బదిలీల చేయడం పల్ల ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంటుంది. దీనంతటికీ రాష్ట్ర స్థాయిలో ఉండే ఓ అధికారి పాత్ర ఉందని తెలుస్తోంది. ఉపాద్యాయ దినోత్సవం నాడు వారికి ప్రభుత్వం ఏం హామీ ఇస్తుందో చూడాలి.

అవినీతిలో వైసిపి ప్రభుత్వం

కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలో ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అవినీతికి అంతులేకుండా పోయిందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. 'బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెం టీ'పై కందుకూరు టిడిపి కార్యాల యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజ కవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్ ఇన్ ఛార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లు శిక్షణకు హాజర య్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగేళ్లుగా అభివద్ధి పూర్తిగా నిలిచి పోయిందన్నారు. ప్రస్తుతం అరకొరగా జరుగుతున్న పనుల్లో వైసిపి నేతలు భారీగా అవినీతికి పాల్పడు తున్నారని మండిపడ్డారు. ఒకపక్క ఇసుక, మట్టి దోచుకుంటూ మరోవైపు రోడ్ల పనులను నాసిరకంగా చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. ఐ టి డి పి జిల్లా అధ్యక్షుడు షేక్ రసూల్, ట్రైనర్ ప్రశాంత్, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా కార్యక్రమం పై అవగాహన కల్పించారు. కందుకూరు పట్టణ, మండల పార్టీల అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు, వేముల గోపాల్ రావు, మాదాల లక్ష్మీ నరసింహం, పోల్

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ నాదెళ్ల వెంకట సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీ నరసింహం, బొద్దు లూరి కొండలరావు, గొంది నర్సింగరావు, చిలకపాటి మధు, వడ్డేళ్ల రవిచంద్ర, ఉమ్మనేని సుబ్బారావు, బెల్లం కష్ణమోహన్, పోలుబోయిన శ్రీను, సుదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఉన్నారు.

'ప్రకాశం'లో ఫస్ట్ ఇయర్ క్లాసులు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం తరగతుల సోమవారం ప్రారంభమయ్యాయి. ట్రెజరర్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ విద్యార్థులు ముఖ్యంగా ఇంజినీరింగ్ బ్రాంచీలకు ఉన్న ప్రాముఖ్యత కన్నా విద్యార్థులు వారి ఇంజినీరింగ్ సబ్జెక్ట్ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇంజినీరింగ్ సబ్జెక్ట్ లో లోతైన జ్ఞానం, కమ్యూనికేషన్, సజనాత్మకం, సమస్య పరిష్కారం, నాయకత్వ లక్షణం, టీమ్ వర్క్ లాంటి నైపుణ్యాలకు మల్టీ నేషనల్ కంపెనీలు పెద్దపీట వేస్తాయన్నారు. విద్యార్థులు యే బ్రాంచిలో చేరిన ఇష్టంతో చదివి ఫైనల్ ఇయర్ ప్లేస్మెంట్స్ లో మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగం పొంది ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. బిటెక్ మొదటి

సంవత్సరం నుండి రెగ్యులర్ సబ్జెక్ట్ తో పాటు విద్యార్థులు వివిధ ఉద్యోగ నైపుణ్యాలలో పట్టు సాధించే లా సెమినార్స్, 10 రోజుల క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, వర్క్ షాప్స్, ఇంటెన్షిప్ లకు ప్రాముఖ్యతను పెంచి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ప్రణాళికను రూపొందించుకున్నట్టు కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ ఉద్బోధించారు. ఈ కార్యాచరణతో విద్యార్థులు ఇండస్ట్రీస్ లో అధిక ప్యాకేజీలను దక్కించు కుంటా రన్నారు. కోర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు బహుళ వత్తి అవకాశాలు ఉన్నాయని, పట్టుదలతో కష్ట పడి కెరియర్ లో విజయాన్ని సాధించాలన్నారు. ఈ సంధర్భంగా కరస్పాండెంట్ రామయ్య మాట్లడుతూ తమ పై నమ్మకంతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో చేరిన విద్యార్థులకు అన్ని విధాలుగా వారి పురోబివద్ధికి తగిన తోడ్పాటు నందిస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, అకడమిక్ ఇంఛార్జి మీరావలీ, ఫస్ట్ బీటెక్ ఇంఛార్జి జి.ప్రసాద్, హెచ్.ఓ.డి డాక్టర్ సురియా, ప్రొఫెసర్ డాక్టర్ శైలేష్, అసోసియేట్ ప్రొఫెసర్లు బాల బ్రహ్మాచారి, హిమ బిందు, శ్రీనివాసులు, అషా జ్యోతి, సులోచన, సుధ రాణి, శైలజ, రజాక్ పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ఉలవపాడు :స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం కందుకూరు ఉప విద్యా అధికారి శ్రీనివాస రావు ఆకస్మికంగా సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలను రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మమేకమై భోజనం రుచిగా శుభ్రంగా ఉంది అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ రమణయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, పిడి రమాదేవి పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి -పొదలకూరు +కండలేరు డ్యామ్ ఎడమ గట్టు కాలువ ఎత్తిపోతల పథకానికి విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించి రైతులకు సాగు నీరందించాలని హై లెవెల్ సప్లయిస్ కాలువ ద్వారా జిల్లాలోని పొదలకూరు - నెల్లూరు రూరల్ - వెంకటాచలం మండలంలో 20,700 ఎకరాలకు నీరందించాలని బిజెపి రాష్ట్ర నాయకులు మిడతలు రమేష్ జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు విజ్ఞప్తి చేశారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఇరగాలయ్య డిమాండ్ చేశారు. సోమవారం తోటపల్లిగూడూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఇరగాలయ్య, సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె ఖాదర్ బాషాలు హాజరయ్యారు. ఇరగాలయ్య మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు ఆపాలని ఇరగాలయ్య కోరారు. సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల మీద చర్చించడం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల మీద మండల కమిటీలో తీర్మానించారు. జిల్లా కమిటీ సభ్యులు కిషోర్ బాబు, ఎం. గిరిబాబు, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణంలో కొనసాగిస్తున్న వరల్డ్ విజన్ ఇండియా అనే సంస్థ ఆధ్వర్యంలో లో సోమవారం ఏకలవ్య కాలనీ చెందిన కనపర్తి సుకన్య ,ఉప్పచెరువుకి చెందిన తమిదల స్రవంతి అను ఇద్దరు మహిళలకు వారి యొక్క కుటుంబ పోషణ వ్యాపార నిమిత్తం రెండు తోపుడు బండ్లు ఉచితంగా సోమవారం ఇవ్వడం జరిగినది. ఈకార్యక్రమంలో వరల్డ్ విజన్ సంస్థ ఫైనాన్స్ ఆఫీసర్ శామ్యూల్ రాజ్ మాట్లాడుతూ కందుకూరు మండలం పరిధిలో పట్టణ , గ్రామాల్లో వరల్డ్ విజన్ సంస్థ అద్వర్యంలో రెండు వేల మందికి పైగా చిన్నపిల్లలు దత్తత తీసుకొని వారికి యొక్క చదువు కోవడానికి హెల్ప్,ఆరోగ్య బాగలేనప్పుడు వారికి హెల్త్ సపోర్టు, ఎడ్యుకే మెటీరియల్ సపోర్ట్ , చేయడం జరుగుతుంది. అంతే అంతే కాకుకుండా చైల్డ్ ప్రొటెక్షన్ ప్రోగ్రాంస్ ,బాల్య వివాహాలు రూపుమాపడం కోసం అనేక అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల కందుకూరు పరిధిలో అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియ జేశారు. సంస్థ స్పాన్సర్ చైల్డ్ అఫిసర్,ఎమ్. ప్రసన్న లక్ష్మి,ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఏండ్లూరి పుల్లయ్య,వాలంటీర్స్ బి.శివకష్ణ, కె.శ్రీదేవి,ఎల్ మమత పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

నెల్లూరు :ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడం ద్వారా అంధులకు వెలుగునివ్వాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ శార్వాణి పిలుపునిచ్చారు. 38 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా అందత్వ నివారణ సంస్థ, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి) సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం వేదాయపాలెం లోని సుస్మిత నర్సింగ్ స్కూల్ నందు నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. ఇంకా సెట్నెల్ మేనేజర్ బి.శ్రీనివాస్‌పి.యం.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడారు. నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఐ డొనేషన్ మోటివేటర్ బాలాజీ, పి.హెచ్.పి జిల్లా నాయకులు వేణుగోపాల్, జి.శేషయ్య డి.శ్రీనివాసులు ఉన్నారు.

సర్వేపల్లిలో 40,691 మందికి పింఛన్లు

ప్రజాశక్తి - పొదలకూరు :వైసిపి అధికారంలోకి వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గం లో 40,691 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలంలో వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకంలో భాగంగా కొత్తగా మంజూరైన పింఛన్లను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నెలకు రూ. 13 కోట్ల చొప్పున ఏడాదికి రూ. 156 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో పెన్షన్ తీసుకునే వాళ్ళు మరణిస్తేనే, కొత్తవారికి పెన్షన్ ఇచ్చే పరిస్థితి

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ఉండేదన్నారు. గతంలో చంద్రబాబు ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చాడని..అయితే అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు నిద్రలేస్తే.. బీజేపీతో కలుద్దామా.. జనసేనతో కలుద్దామా.. ఏదో ఒక విధంగా జగన్మోహన్ రెడ్డిని ఓడించాలనే ఆలోచన చేయడం తప్ప మరో పని లేదన్నారు. కార్యక్రమంలో పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, ఎంపిపి సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సోమా అరుణ, పొదలకూరు సర్పంచ్ మల్లికా చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, సోమా భాస్కర్, ఎం. శేఖర్, లక్ష్మీ కళ్యాణి, వేణు గోపాల్ రెడ్డి, తాసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో నగేష్ కుమారి మండల వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కండలేరు డ్యాం ఎడమ గట్టు కాలువ ఎత్తిపోతల పథకానికి విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించి రైతాంగానికి నీరు అందించాలి.స్పందనలో బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ జాయింట్ కలెక్టర్ కూర్మనాధుకు విజ్ఞప్తి చేశారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావతం కాకుండా సంతప్తికరస్థాయిలో సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, డిఆర్ఓ శ్రీమతి వెంకట నారాయణమ్మ, జడ్పి సీఈఓ చిరంజీవితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల జిల్లా అధికారులు జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దష్టి సారించాలని, ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ మళ్లీ రాకుండా సమస్యను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. మెప్మా, ఐసీడీఎస్ పిడీలు రవీంద్ర, హేన సుజన, ఐటీడీఏ పిఓ మందా రాణి,సమగ్ర శిక్ష ఎపిసి



ఉషారాణి, సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, డిటిడబ్ల్యూఓ పరిమళ, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు పాల్గొన్నారు

కదం తొక్కిన జనం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ధర్నా

కలెక్టరేట్‌లో జెసి కూర్మనాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం జిల్లా నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి మరీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, సంస్కరణల పేరుతో ప్రజలపై రెండు ప్రభుత్వాలు భారాలు మోపడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం నగర, రూరల్ కమిటీలు సంయుక్తంగా సమరభేరీ కార్యక్రమం నిర్వహించాయి. ఇటీవల నగర, రూరల్ నియోజకవర్గాల్లో సిపిఎం నాయకులు బృందాలుగా ఏర్పడి ఇంటింటిని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుంచి వినతిపత్రాలను స్వీకరించాయి. సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సచివాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సచివాలయ అడ్మిన్లుకు వినతిపత్రాలను అందజేశారు. స్పందన కనిపించకపోవడంతో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముందుగా సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గ డివిజన్లకు చెందిన ప్రజానీకంతో ఏసి కూరగాయల మార్కెట్ ప్రాంతం నుంచి భారీ ర్యాలీగా విఆర్ క్రీడా మైదానానికి చేరుకున్నారు. అప్పటికే ఆ ప్రాంతంలో సిద్ధంగా ఉన్న నగర, కోవూరు నియోజకవర్గ ప్రజలతో ఆయా ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహాప్రదర్శనగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం కలెక్టరేట్ వద్దధర్నా చేపట్టారు. అక్కడ ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ ఛార్జీలు ప్రభుత్వాలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. అంతటితో ఆగకుండా 2014 నుంచి 19 వరకు 2020 నుంచి 23 వరకు ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో, ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై అధనంగా రూ. 5983 కోట్ల కేంద్ర బిజెపి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైనటువంటి భారాల మోపిందన్నారు. మరోవైపు పెరిగిన కరెంట్ చార్జీలను సాకుగా చూపి ప్రభుత్వం అందజేస్తున్న వద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్ వికలాంగుల పెన్షన్ అమ్మఒడి, విద్యా దీవెన, వాహన మిత్ర తదితర సంక్షేమ పథకాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం తొలగించివేయడం దుర్మార్గమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు , ఎం. మోహన్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం షరతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను ,నీళ్ల పన్ను ,చివరికి చెత్త పన్ను, బస్సు చార్జీలు ,మద్యం రేట్లు తదితర అన్ని వస్తువుల ధరలు పెంచి ప్రజలపై తీవ్రమైనటువంటి భారాలను మోపడం సరికాదన్నారు. రానున్న ఎన్నికల్లో ఇటువంటి ప్రభుత్వాలకు ప్రజల తమ ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపించాలని పిలుపు నిచ్చారు. సిపిఎం నగర రూరల్ కార్య దర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కష్ణయ్య, రూరల్ మండలం కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ ప్రజలు త్రాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా ప్రభుత్వాలు సరఫరా చేయలేని స్థితిలో పాలన సాగుతుందన్నారు. నగర, రూరల్ నియోజకవర్గాల్లో రోడ్లన్నీ కూడా మనుషులు, వాహనాలు నడవలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌బీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే లను, విమానాశ్రయాలను, పోర్టులను ,గనులను, అడవులను, నదులన్ని టిని అంబానీ ,అదాని ,టాటా, బిర్లా లాంటి బడా కార్పొరేట్ శక్తులకు కేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కట్టబెట్టుతుందని విమర్శించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మ నాథ్‌కి ప్రజా సమస్యలపై తీసుకొచ్చిన అర్జీలను అందజేశారు. అర్జీలను పరిశీలించి సమస్యల న్నీ పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ సిపిఎం నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి అబ్దుల్ అజీజ్, రూరల్ సెక్రటేరియట్ సభ్యులు కొండా ప్రసాద్ , కిన్నెర కుమార్ , పార్టీ రూరల్ కమిటీ సభ్యులు ఎస్.కె షాహినావేగం ఎస్.కె ఖలీల్, ఎస్ కే శంషాద్, ఎం సుధాకర్, శాఖా కార్యదర్శులు ఓ సుధీర్, ఎస్ కే శాన్వాస్, జయ ప్రకాష్, ఆర్ వి రావు కే కామయ్య, సిపిఎం నగర సెక్రటేరియట్ సభ్యులు జి నాగేశ్వరావు , శ్రీనివాసులు , కోవూరు మండల కార్యదర్శి శ్రీనివాసులు, గండవరం శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజు, వెంకటాచలం మండల కార్యదర్శి వెంకట కష్ణయ్య ,ఆటో కార్మిక సంఘం రూరల్ అధ్యక్షులు కె శాంసన్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు,ఆటో కార్మికులు, హమాలీ కార్మి కులు. సిఐటియు, డివైఎఫ్ఐ మహిళా సంఘం ఆవాజ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు కార్యదర్శి మరోబోయిన రాజాలు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహించారు.వెంకయ్య, రాజా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలతో ప్రజల జీవనం కష్టతరంగా మారిందని విమర్శించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల కమిటీ సభ్యులు బండి శౌరి పూలమాల వేసి, నివాళు లు అర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాల్తి రెడ్డి రవణమ్మ, ఈపూరు లక్ష్మయ్య సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కందుకూరు : పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు చార్జీలు ,నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌ఏ గౌస్ మాట్లాడారు. ప్రజా సమస్యలపై ప్రచార జాతా కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రజలు అనేక సమస్యలను సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జాతకు వివరించినట్లు తెలిపారు.డిగ్రీలు, పీజీలు చేసిన యువత ఉద్యోగాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం పట్టణ నాయకులు ఎస్‌కె మున్వర్ సుల్తానా, డి రామ్మూర్తి, టీ వెంకట్రావు, ఎం పద్మ, ఎస్ పవన్ కుమార్, డిఎం రాయుడు తదితరులు అందజేశారు.

వలేటివారిపాలెంలో

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల విస్మరించి, అధిక ధరలను కరెంట్ చార్జీలను పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నాయని సిపిఎం వలేటివారిపాలెం మండల ఇన్చార్జి జీవీబీకుమార్ విమర్శించారు. సోమవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో వలేటివారిపాలెం తహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది. ధర్నాకు సిపిఎం మండల కార్యదర్శి మాదాల రమణయ్య అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం నేత జీవీబీకుమార్ మాట్లాడారు. అనంతరం మండల తహసిల్దార్ కె వి బి టి సుందరమ్మ కు వినతి పత్రం ఇచ్చి సమస్యని వివరించారు. వెంటనే విచారణ జరిపి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం నాయకులు దువ్వూరి జాన్, డిఎం రాయుడు,పర్రె భాస్కరరావు, దార్ల మాల్యాద్రి, మంగి లాజరు, మల్లెల అంకయ్య ,ఎం ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు

ఉలవపాడులో...

వలేటివారిపాలెంలో..

గుడ్లూరులో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

కందుకూరులో..

గుడ్లూరు : పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ గుడ్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం, సిఐటియు ఆటో యూనియన్ అధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా చేపట్టారు. సిపిఎం మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ధరలను అదుపు చేయడం లో ప్రజా సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలం చెందారని దుయ్య బట్టారు. స్థానికంగా 13రకాల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని, తహశీల్దార్, మండల అభివద్ధి అధికారి, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. సీపీఎం కార్యదర్శి కొట్టే వెంకయ్య, దా మా కష్ణయ్య పి. నాగేశ్వరరావు, కోమరగిరి అంజయ్య, ఆర్. మాల్యాద్రి, సిఐటియు నాయకులు, టీ. ఓంకార్, జి.రాజేష్ , మన్నెం సుబ్రమణ్యం, నారాయణ, జార్జ్, దినయ్య, కోటేశ్వరరావు, గిరిజనులు, వెంకయ్య కోటమ్మ, ఆదెమ్మ ఉన్నారు.

ఉలవపాడు : ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆగస్టు 30వ తేదీ నుంచి ఈనెల 4వరకు ఉలవపాడు లో సమరభేరి జరిగింది. సిపిఎం నాయకులు అన్నీ గిరిజన కాలనీలు తిరిగి కరపత్రాలు పంచి వారి సమస్యలను తెలుసుకున్నారు. సోమవారం తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. .ఈధర్నా కు సిపిఎం మండల నాయకులు ఎస్.డి.గౌస్ బాషా అధ్యక్షత వహించారు. సిపిఎం మండల కార్యదర్శి జీవీబీకుమార్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఉలవపాడులో సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమం పేరుతో ప్రజల సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. అనేక సమస్యలు తమ దష్టికి వచ్చాయని ఆయా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ ఎంపీడీవో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం మండల నాయకులు కొమరగిరి. వెంకటేశ్వర్లు,ఏలూరి. నాగార్జున, కే.శేషమ్మ,పొట్లూరి. రవి,ఎస్. డి. జహీర్, ఎస్.కె.సుల్తాన్, రాపూరి ఎలమందమ్మ, చేవూరు లక్ష్మి, చేవూరి నాగమ్మ, ఆర్ అనసూయమ్మ ఉన్నారు.

నారాయణలో ప్రత్యేక వైద్యశిబిరం

నెల్లూరు :నారాయణ వైద్యశాలల్లో ఈ నెల 4,5 తేదిలల్లో మొటిమలు, మచ్చలకు ప్రత్యేక చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ వైద్యశాల మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక చింతారెడ్డిపాళెం ప్రాంతంలోని నారాయణ వైద్యశాలలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ వైద్యశాలలోని ఐదవ అంతస్తులో చర్మవ్యాధుల విభాగంలో రెండు రోజుల పాటు ఈ తరహా చికిత్సలు అందుబాటులో ఉంటాయని,మొటిమలు, మొటిమల వలన ఏర్పడిన మచ్చలు, గుంటల సమస్యలతో బాధపడే వారు ఈ శిబిరంలో పాల్గొని తగిన సలహాలు, సూచనలు , వైద్యం పొందగల రన్నారు. నారాయణ హాస్పిటల్ చర్మ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ ఎ. విజయమోహన్ రావు డాక్టర్ ఉదయ్ కిరణ్ డాక్టర్ యాస్మిన్ షేక్ డాక్టర్ షేక్ షబానా మాట్లాడారు. హాస్పిటల్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. అరుణ్‌కాంత్,ఏజిఎం ఏసి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్చరిక నోటీసు

నా కక్షిదారురాలైన **దేవరపల్లి పద్మావతి,** భర్త లేట్ **శ్రీనివాసులు రెడ్డి,** శ్రీనివాస అగ్రహారం, విజయమహల్ గేటు, నెల్లూరు సిటీ కాపురస్తురాలు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా :- నా కక్షిదారురాలు తన స్వాధీనానుభవములో ఉన్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి పర్మినెంటు ఇంజంక్షన్ ఉత్తర్వులు కోరుతూ **దేవరపల్లి విజయలక్ష్మి,** భర్త లేట్ **దశరధరామిరెడ్డి,** హరనాధపురం, నెల్లూరు సిటీ అను వారిపై నెల్లూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.ఎస్.నెం.661/2023 అనుదావా దాఖలు చేసి సదరు దావాలో క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిలోనికి ప్రతివాది మరియు వారి మనుష్యులు ఏజెంట్లు ప్రవేశించకుండా మధ్యంతర ఇంజంక్షన్ ఉత్తర్వులు మంజూరు చేయమని ఐ.ఎ.నెం.691/2023 అను ఇంజంక్షన్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు దావా మరియు ఇంజంక్షన్ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నవి. ఇట్లుండుటలో సదరు దేవరపల్లి విజయ లక్ష్మి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇతరులకు విక్రయించు టకు ప్రయత్నములు చేయుచున్నదని నా కక్షిదారురాలుకు తెలియవచ్చినది. సదరు విజయలక్ష్మి గారితో ఎవరైనా క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి ఎట్టి లావాదేవీలు, క్రయ విక్రయములు జరిపిన అవి చెల్లనేరవు. అవి నాక్లయింటును బద్దగించవు. అట్లు అతిక్రమించిన యెడల అట్టి వారిపై నా కక్షిదారురాలు తీసుకొనబోవు చట్ట పరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాద్యులగుదురని ఈ హెచ్చరిక నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఆస్థిషెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రారులో చేరిన నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్‌లో చేరిన నెల్లూరు బిట్-2, ఏరియా, బాలాజీనగర్‌లోని లక్ష్మీ నగర్ అను ప్రదేశంలో డాక్యుమెంటు నెం.4581/1982 రు విక్రయ పత్రం దాఖలా సర్వే నెం.592 మరియు 594 ర్లు య7-18 ట్లు భూమికి సంబంధించిన లే-అవుట్ అప్రూవ్డ్ ప్లాన్ దాఖలా ప్లాట్లులో నెం.24 రు ప్లాటు 50 అంకణములు లేక 334.45 చదరపు మీటర్లు స్థలములో తూర్పు భాగం 20 అంకణములున్నూ, డాక్యుమెంటు నెం.12501/2005 రు విక్రయ పత్రం దాఖలా సర్వే నెం.592 మరియు 594 ర్లు య7-18 ట్లు భూమికి సంబంధించిన లే-అవుట్ అప్రూవ్డ్ ప్లాన్ దాఖలా ప్లాట్లులో నెం.24 రు ప్లాటు 50 అంకణములలో 30 అంకణ ములలో తూర్పు పార్శం ముక్కోణాకారంగల 36 చదరపు అడుగులున్నూ, మరియు డాక్యుమెంటు నెం.3789/1996 రు విక్రయ పత్రం దాఖలా సర్వే నెం.592 మరియు 504 ర్లు య7-18 ట్లు భూమికి సంబంధించిన లే-అవుట్ అప్రూవ్డ్ ప్లాన్ దాఖలా ప్లాట్లులో నెం.36 రు ప్లాటు 61 అంకణములా 50 చదరపు అడుగులలో పడమర భాగం 12 అంకణములా 36 చదరపు అడుగులున్నూ వెరశి 33 అంకణములు లేక 264 చదరపు గజములు స్థలమున్నూ మరియు సదరు స్థలములో నిర్మించియున్న డోరు నెం.27/1/847 రు అసిస్‌మెంటు నెం.1031057986 రు గల మిద్దెయిల్లు వగైరాలుకున్నూ సదరు మొత్తం ఆస్తికి **హద్దులు: తూర్పు:** నా భార్య అయిన దేవరపల్లి విజయలక్ష్మి గారి స్థలం, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** తన్నీరు దొరస్వామి గారి యిల్లు స్థలం, **ఉత్తరం :** అడపాల గోపాల్ రెడ్డి గారి నెం.35 రు ప్లాటులోని ఇల్లు, మరియు నెం.23 రు ప్లాటులోని యిల్లు ప్రస్తుతం చల్లా మహేష్ రెడ్డి గారి యిల్లు స్థలం కొంత వరకు, లేట్ విస్సా రంగయ్య గారి యిల్లు స్థలం కొంత వరకు. యీ హద్దులలోని 33 అంకణములు లేక 264 చదరపు గజములు స్థలమున్నూ, యిందులోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. స్లాబ్ గల యింటి విస్తీర్ణం షుమారు 990 చదరపు అడుగులున్నూ, ఫస్ట్ ఫ్లోర్ ఆర్.సి.సి. స్లాబ్‌గల యింటి విస్తీర్ణం షుమారు 990 చదరపు అడుగులున్నూ. మరియు సెకండ్ ఫ్లోర్ ఫ్లోర్ ఆర్.సి.సి. స్లాబ్ గల యింటి విస్తీర్ణం షుమారు 690 చదరపు అడుగులున్నూ, యిందుకు సంబంధించిన యావత్తు యీజ్‌మెంట్ హక్కులున్నూ.

ఈదూరు భాస్కరయ్య, ఎం.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, నెల్లూరు. సెల్: **94402 02889**

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని అరుంధతీయవాడలోని అంగన్‌వాడీ సెంటర్లో పౌష్టికాహార మహావారోత్సవాలపై గర్భిణులకు బాలింతలకు అవగాహన కల్పించారు. సూపర్వైజర్ శారద మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గూర్చి వివరించారు. బాలింతలకు గుడ్లు అటుకులు, పాలు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

'ఐక్యత విజయ పథం యాత్ర'

ప్రజాశక్తి-అల్లూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి సోమవారం ఐక్యత విజయపథం యాత్రను మాజీ ఐఎఎస్ విజయ్ కుమార్ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాదయాత్రలో భాగంగా రాజారామరెడ్డి గిరిజన కాలనీలోకి వెళ్లి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి బిసి మైనారిటీలలో ఉన్న పేదలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని వారిని పేదరికం నుంచి ఎలా విముక్తి కల్పించడమే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో అల్లూరు దళిత నాయకులు పప్పు సుధాకర్, ఏల్లు సల్మాన్ రాజు, పొంగుళూరు శ్రీనివాసులు, నేతగాని వికాస్, చెంతటి సుకుమార్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

చేజర్ల మండలంలోని చేజర్ల గ్రామంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం నారాయణ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత సలహా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి పాల్గొన్నారు. వైద్య శిబిరంలో పలువురి రోగులకు కంటికి సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. 98 మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేశారు. అలాగే కొందరి పేషెంట్లను నారాయణ హాస్పిటల్‌కి వైద్య పరీక్షల కోసం వెళ్లాలని సలహా ఇచ్చారు. వైద్యాధికారులు జ్యోతి, వినయ్ చౌదరి, సాయి తేజ, నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

చేజర్లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

చేజర్ల గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చేజర్ల మండలంలోని చేజర్ల గ్రామపంచాయతీ ఎస్‌టి కాలనీలో గ్రామపంచాయతీ నిధులతో సైడ్ కాలువ నిర్మాణాన్ని పంచాయతీ పాలకవర్గం చేపట్టింది. ఈ మేరకు పనులను సోమవారం చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి తూమాటి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ నిధులు ఎస్‌సి, ఎస్‌టి కాలనీల అభివృద్ధికి ఖర్చు చేస్తూ కాలనీలలో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేసి చేజర్ల గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని ఎంపిపి, సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వంగవరుగు ఆనంద్ రెడ్డి, ఆత్మకూరు వీరాస్వామి, ఒర్సు నరసింహ, ఆత్మకూరు వైసిపి సోషల్ మీడియా కోకన్వీనర్ మహమ్మద్ రఫీ తదితరులు ఉన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు విశేష స్పందన

- అధిక సంఖ్యలో పాల్గొన్న అర్జీదారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్‌లో వచ్చిన సమస్యలపై డివిజన్‌స్థాయి అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా సమస్యలు పరిష్కరించాలని, అర్జీదారులు మళ్లీ పునరావృతం కాకుండా పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణ అధికారులకు సూచించారు. సోమవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10.15 గంటల నుండి మధ్యాహ్నం 2.45 నిమిషముల వరకు కలెక్టర్ ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. వందలాది మంది అర్జీదారులు వచ్చి కలెక్టర్ తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. జిల్లా కలెక్టర్ కోర్టుతో నాలుగున్నర గంట పాటు ప్రజాసమస్యలు సావధానంగా వింటూ వారికి పరిష్కార మార్గం చూపుతూ అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి నిర్ణీత గడవులోని పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జగనన్నకు

కలెక్టర్‌కు సమస్యలను తెలియజేస్తున్న సిపిఎం, రైతుసంఘాల నాయకులు

చెబుదాం కార్యక్రమానికి అధికారులు అదరూ హాజరయ్యారని అర్జీలను వారు కూడా గమనించాలని తెలిపారు. మళ్లీ ఇవే సమస్యలు తలెత్తకుండా తగిన పరిష్కారం చూపాలన్నారు. ప్రజలు నెల్లూరు స్పందనకు రావడం వల్ల ఖర్చు సమయం వృథా కాకుండా తానే ఆత్మకూరు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రత్యేకంగా స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలియజేశారు. శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. సోమవారం జరిగిన స్పందనలో రెవెన్యూకి సంబంధించిన సమస్యలపై అర్జీలు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సమస్యలపై నియోజకవర్గ స్థాయిలో స్థానిక శాసనసభ్యులు ఒక కార్యక్రమం ఏర్పాటు చేశారని దానివల్ల 20 నుండి 30 శాతం సమస్యలు తగ్గాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో రీసర్వే పూర్తి అయితే సమస్యలు ఇంకా తగ్గుతాయని కలెక్టర్ వెల్లడించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఆహ్లాద వాతావరణం లో పార్కులు నిర్మించాలన్నారు. అసంపూర్తిగా మిగిలిన క్రీడా ప్రాంగణ భవనం పూర్తిచేసి క్రీడ మైదానాన్ని అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. ఎస్‌ఎఫ్ఐ ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో మినీ బైపాస్ రోడ్డు మార్గంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలకు ప్రహరీ లేక అవస్థలు ఎదుర్కొంటున్న బాలికల పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ఏపి రైతుసంఘం నాయకులు కృష్ణమోహన్, ఎల్‌కె ప్రసాద్, కౌలు రైతు సంఘం గంటా లక్ష్మీపతి ఆధ్వర్యంలో నేషనల్ హైవే విస్తరణలో భాగంగా వాశిలి గ్రామం నుండి నరసాపురం వరకు భూములు కోల్పోయిన 38 మంది రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అలాగే ఆత్మకూరు మిగులు జలాలు వెళ్లడానికి పంట కాలవలు ముళ్లపొదలతో నిండి ఉన్నాయని పంటకాలు పూడిక తీసి రైతులకు మేలు చేయాలని వినతి పత్రం అందజేశారు. కోటపాడు గ్రామంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు మార్గం సరిగా లేదని రోడ్డు మార్గం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. బిసి-ఎ కుల ధ్రువీకరణ పత్రాలు ఎస్టీలుగా మార్చి ఇవ్వడం సరైనది కాదని, దీనివల్ల అసలైన ఎస్‌టి కులస్తులకు అన్యాయం జరుగుతుందని ఎపి గిరిజన సంఘం ఐక్య కార్యాచరణ సమితి జిల్లా అధ్యక్షులు బి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను పరిష్కరిస్తారని కలెక్టర్ కోరడంతో కలెక్టర్‌ను కోరడంతో సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కార్యక్రమంలో ఆర్‌డిఒ కరుణ కుమారి, డి.ఎస్.పి. కోటారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీపుజాతా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి రూరల్

విద్యారంగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 5వ తేదీ నుండి 10 తేదీ వరకు ఆరు రోజులపాటు 8 నియోజక వర్గాలలో 29 మండలాలు 810 కిలోమీటర్లు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే జీపుజాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక డివైఎఫ్ఐ

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యాలయంలో దానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని వైసిపి ప్రభుత్వం అధికారం వచ్చిన నాలుగు సంవత్సరాలు తర్వాత ప్రస్తుత ధరలతో ఏమాత్రం సంబంధం లేకుండా అరకొర మెస్ ఛార్జీలు పెంచారని తెలిపారు. కాస్మొటిక్ ఛార్జీలు పూర్తిగా ఇవ్వడమే మరిచిపోయారని విమర్శించారు. మరుగున పడిన విద్యార్థి సమస్యలు వెలికి తీసి వాటి పరిష్కారానికి జిల్లా విద్యారంగ అభివృద్ధి కోసం నిరుద్యోగుల సమస్యలపై పోరాడేందుకు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు అజయ్‌కుమార్, సాయి, పెంచల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

'సహృదయ' ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ వితరణ

ప్రజాశక్తి-కావలి

పట్టణంలో శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ (యు.ఎస్.ఎ) వారి సహకారంతో కావలి పట్టణంలో నివసిస్తున్న శ్రీనివాస్ రావు, పద్మ కుమారుడు సాయి శశాంక్ బిటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థికి సోమవారం రూ.7500 స్కాలర్‌షిప్ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కావలి మున్సిపల్ ఇన్‌ఛార్జి (డి.ఇ.) సాయిరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోవిడ్ సమయంలో కరోనాతో ఇన్ఫెక్షన్ వల్ల శ్రీ నివాసరావుకు ఒక కాలు తీసివేయడంతో అప్పటి నుంచి ఆ కుటుంబం ఆర్థిక బాధతో పిల్లల చదువులు భారంగా మారాయన్నారు. ఈ పరిస్థితిని సహృదయ ఫౌండేషన్ చైర్మన్ తాడివాక బిందుకి తెలుపడంతో కాలేజీ ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం, తమ ద్వారా అందించే అవకాశం కల్పించారని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెండవ వార్డు సచివాలయం కల్యాణాధికారి సాయి తేజ, శ్రీ సాయిట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో 'శ్రీసాయి' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - కావలి

ఇటీవల విక్రమ సింహపురి యూనివర్శిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో పట్టణంలోని "శ్రీసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ, యూనివర్శిటీ స్థాయిలోనూ అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాల కీర్తి ప్రతిష్ఠలు నిలబెట్టారని కరస్పాండెంట్ నగళ్ల శ్రీనివాస కిరణ్ తెలిపారు. సోమవారం ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన డైరక్టర్లు, ప్రిన్సిపాల్ బీబావలి, అధ్యాపకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నగళ్ల శ్రీనివాసకిరణ్ మాట్లాడుతూ తమ విద్యార్థిని ఆవుల కీర్తన 9.92 గ్రేడుతో రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించిందని తెలిపారు. కె.ప్రతిభాకామత్‌కు 9.84,కు టి.జైతున్ అక్తర్‌హుస్సేన్‌కు 9.78, కె.ప్రీతి కామత్‌కు 9.7, ఎం.సుప్రతిక9.72, ఎం.కీర్తనకు 9.71, కె.సుజన9.64, సిహెచ్.విజయ 9.57, ఎం.మౌనిక

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

9.57, డి.వినీత9.4, ఎస్.కె.ఆయేషాఅక్రిన్ 9.2, ఎస్.వి.సౌజన్య 9.08, జి.స్వాతి9.07, సయ్యద్ హబీబున్నిసా9.03 గ్రేడ్లతో రికార్డుస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారని వివరించారు. కళాశాలలో తమ విద్యార్థులు 40మందికి నూరుశాతం మార్కులు వచ్చాయని తెలిపారు. అందులో మ్యాథ్స్‌లో 17మందికి, ఎలక్ట్రానిక్స్‌లో 5, బోటనీలో 6, కెమిస్ట్రీలో7, జువాలజీలో 3, స్టాటిస్టిక్స్‌లో ఇద్దరికి నూరు మార్కులు వచ్చాయని ఆయన సగర్వంగా తెలిపారు. ఈ ఫలితాలలోనే గాక గత 3 సంవత్సరాలుగా నూతన యాజమాన్యం నిర్వహణలో ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే విఎస్ యూనివర్శిటీ స్థాయిలో అద్భుతమైన ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. విద్యలోనే గాకుండా క్రీడల్లో, రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో తమ విద్యార్థులు పాల్గొని అనేక పతకాలను, బహుమతులను సాధించారని తెలిపారు. తమ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలనే ఉద్దేశంతో నైపుణ్య అభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తూ, అనేక రకాల బహుళజాతి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించగలుగుతు న్నామన్నారు. అందుకే తాము విద్యార్థుల ద్వారా ఆశించిన ఫలితాలను సాధించగలుగుతున్నామని కరస్పాండెంట్ నగళ్ల శ్రీనివాసకిరణ్ పేర్కొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలని వినతి

పలుచోట్ల ప్రభుత్వ కార్యాలయాల్లో సిపిఎం నాయకులు వినతి

మాట్లాడుతున్న మూలి వెంగయ్య

ప్రజాశక్తి-మర్రిపాడు

సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు పెంచిన నిత్యవసర ధరలు తగ్గించాలని సోమవారం సిపిఎం నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరిచేలా పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 ఎన్నికల సమయంలో అధికారంలోకి రాక ముందురూ రూ.400 ఉన్న గ్యాస్ ధర బిజెపి అధికారంలోకి రాగానే రూ.1200 పెంచారన్నారు. గతంలో నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుండగా నేడు పేదలకు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్ల క్రిందట వాడుకున్న విద్యుత్ ఛార్జీలను కట్టలేక పోవడంతో నేడు రూ.100 నుండి రూ.400 వరకు పెంచారన్నారు. దీనికి తోడుగా సర్వీస్ ఛార్జీ కస్టమర్ ఛార్జీలు విద్యుత్ సుంఖం లాంటి పేర్లతో మరోభారం ప్రజలపై మోపారని, 2016-19 సంవత్సరంలో వాడిన కరెంటుకు ట్రూఅప్ ఛార్జీల పేరుతో బిల్లులు విధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామలమ్మ, మూలి ప్రమీల, నందవరం సిపిఎం సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్, సుధాకర్, సీనియర్ నాయకులు సూర్యనారాయణ, ఖాజాహుస్సేన్, ఖాజావలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం సిపిఎం నాయకులు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాష మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత నిత్యావసరాల ధరలు విపరీతంగా పెంచి సామాన్యులు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి తీసుకొచ్చాయన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య మాట్లాడుతూ జాతీయ రహదారి 67 నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. రెవెన్యూ అధికారులు ఇంతవరకు నిర్వాసితులకు అవార్డు ప్రకటించిన నోటీసులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించే అవార్డును రైతులు వ్యతిరేకిస్తున్నారని న్యాయమైన నష్టపరిహారాన్ని రైతులకు అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉప్పలపాడు మస్తాన్, జకరయ్య, సత్తార్ కొండయ్య, గౌస్ బాషా, పెంచలయ్య, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : ప్రజా సమస్యలు పరిష్కరించాలని, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను కరెంటు ఛార్జీలను ఇతర ఛార్జీలను తగ్గించాలని సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ శీనా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పైబడిందని అప్పటినుండి ఎన్నో సార్లు వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, ట్రైన్ ఛార్జీలు ఇంకా అనేక రకాలుగా ఛార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను, పెట్రోలు, డీజిల్ ధరలు తోపాటు కరెంటు ఛార్జీలు ఇంటి పన్నులు చెత్త పన్ను ఇతర యూజర్ ఛార్జీలను కూడా తగ్గించాలన్నారు. అలాగే వంటగ్యాస్ రూ.400లకు ఇవ్వాలని పేదలకు యూనిట్ కరెంట్ రూపాయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంచిన ధరలు తగ్గించకపోతే రాబోవు రోజులలో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన చేసి ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధు సుధనరావు నాయకులు పి.తిరుపాలు, కె.జాన్, బి.కృష్ణయ్య, ఎస్‌కె.మస్తాన్, వి.బాబురావు, కె.చెన్నయ్య, మేడ వెంకటేశ్వర్లు, డివైఎఫ్‌ఐ నాయకులు నాగేశ్వరరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : దేశవ్యాప్తంగా అధిక ధరలకు, కరెంటు ఛార్జీలు పెంపుదలకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి సోమవారం తహశీల్దార్‌కి మెమోరాండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను పటిష్టంగా అమలు పరచాలని, వ్యవసాయ రంగాన్ని కాపాడాలని, దళితులు, గిరిజనులు, మైనార్టీలు మహిళల మీద దాడులు, అత్యాచారాలు అరికట్టాలని, మద్యాన్ని నియంత్రించాలని, గ్రామాలలో అధ్వానంగా ఉన్న పారిశుధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. కార్యక్రమంలో జలదంకి గ్రామ సిపిఎం కార్యదర్శి ఎం.ఆంథోనీ బాబు, మహిళా సంఘ కమిటీ సభ్యులు పులుసు కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్ర ప్రభుత్వం సబ్ ఛార్జీల పేరుతో ప్రజలపై అధిక భారం మోపుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు రెహానా బేగం పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేసిన అధిక ధరలకు నిరసనగా సోమవారం బోగోలు సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహశీల్దార్ ఎంపిడిఒకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యురాలు రెహానా బేగం, బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ప్రజలపై పెనుభారాన్ని మోపుతున్నాయని తెలిపారు. కేంద్రం విధించిన షరతులకు ఒత్తిడికి తలవంచి రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ప్రజలపై అధిక భారాన్ని మోపుతుందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర వస్తువులపై పెనుభారాన్ని మోపారని తెలిపారు. సామాన్యులు బతకలేని పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయన్నారు. రాష్ట్రంలో మంచి చదువులు చదువుకొని ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లి ఉద్యోగాలు చేసే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రైతులకు ఇళ్లకు స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్ల నరహరి, సిపిఎం మండల సెక్రెటరీ గడ్డం వెంకయ్య, మండల కమిటీ సభ్యులు దమ్ము శంకరయ్య, సిపిఎం సీనియర్ నాయకులు దమ్ము భాస్కర్, విశ్వనాథరావు పేట శాఖ సభ్యులు ఎన్ రామయ్య, సిఐటియు మండల ఉపాధ్యక్షులు ఎస్.కె అన్వర్‌భాషా, కడనూతల శాఖ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు, తదితరులున్నారు.

గుండెపోటుతో హెచ్‌ఎం మృతి

ప్రజాశక్తి-సీతారామపురం

అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో సోమవారం సీతారామపురంలోని గౌతమి హైస్కూల్ హెచ్‌ఎం మొఘల్ బుకారి(47) మృతి చెందాడు. ఉదయగిరిలోని తన నివాసం నుండి సహచర ఉపాధ్యాయుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బసినేనిపల్లి గ్రామంలోని పెట్రోల్ బంకు వద్దకు రాగానే బైకును ఆపాలని కోరాడు. ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పిన నిమిషంలోపే గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన మరణ వార్త విని మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఆత్మకూరు వాసికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గురుపూజోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణానికి చెందిన షేక్ అహ్మద్ భాషా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన పట్టణంలో పేరారెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసే ఇటీవల సంగం మండలం రాళ్ళ చెలిక గ్రామానికి బదిలీ అయ్యారు.

విజయ్ ఎంపిక

ప్రజాశక్తి-సీతారామపురం

ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన నాలెడ్జ్ టెస్ట్ పోటీలలో జిల్లా స్థాయిలో గణిత విభాగంలో సీతారామపురం ఆదర్శ పాఠశాలకు చెందిన విజయ్ యాదవ్ ఎంపికయ్యారని ఆదర్శ ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ తెలిపారు. జిల్లాస్థాయిలో గణిత విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన విజయ్ యాదవ్‌కు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు ప్రదానోత్సవం జరుగుతుందని తెలిపారు. విజయ యాదవ్ ఎంపికపై తోటి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి ఎస్.కె.మస్తాన్‌వలీ హర్షం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా 15 మంది ఎంపిక

ప్రజాశక్తి-సీతారామపురం

మండల స్థాయిలో ఉత్తమ బోధన అందించిన 15 మంది ఉపాధ్యాయులను మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు ఎంఇఒ ఎస్‌కె మస్తాన్ వలీ తెలిపారు. పిసిఎం. కొండయ్య, కె.ప్రమీల దేవి, ఎస్‌కె ఎండి. హుస్సేన్, ఓ.నరసింహారాజు, పి.బాలకృష్ణ, ఎస్.జయమ్మ, పివి.రమణారెడ్డి, ఏ.ఏడుకొండలు, ఎస్.కె జమీర్ హుస్సేన్, ప్రకాష్ రావు, పి.విజయ్ కుమార్, ఎం.సుమతి, యు.సంధాని, వివి. నారాయణ, ఎస్‌కె.రహమతున్నీసా, వీరికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సీతారామపురం స్త్రీ శక్తి భవన్లో సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వెండి కవచం బహూకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి నెల్లూరుకు చెందిన తూపిరి మధుసూదన్ రెడ్డి సతీమణి సునందా స్వామి వారికి పంచ కట్టు వెండి కవచం అమ్మవారికి వెండి చీర కట్టు కవచాలను సమర్పించి సంప్రోక్షణ జరిపించి, స్వామి వారికి సమర్పించినట్లు ఆలయ కమిటీ ఇఒ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో స్వామి వారికి జనరేటర్, అమ్మవారికి వెండి తామర పుష్పము సమర్పించారన్నారు. కార్యక్రమంలో కార్తల మండలి సభ్యులు ఒట్టూరు.మాల్యాద్రి, ఆరవ తులసిరామ్, దేవస్థానం ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణ చార్యులు, వేదగిరి లక్ష్మి నర్సింహ చార్యులు, వేదగిరి కళ్యాణ చక్ర వర్తి చార్యులు పాల్గొన్నారు.

ఘటన స్థలంలో పరిశీలిస్తున్న పోలీసులు

వృద్ధురాలి దారుణ హత్య

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలం బట్టేపాడు గ్రామంలో సోమవారం ఉదయం దేశిరెడ్డి నీలమ్మ అనే వృద్ధురాలు దారుణ హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీలిసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన దేశిరెడ్డి నీలమ్మ ఇంట్లో నిద్రిస్తుండగా ముఖంపై దిండు పెట్టి చంపినట్లు ఆనవాళ్లు ఉన్నాయన్నారు. బీరువాలో ఉన్న నగదు, బంగారం దొంగిలించినట్లు తెలిసిందన్నారు. ఉదయం విగతజీవిగా పడి ఉన్న నీలమ్మను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని డిఎస్‌పి ఎన్.కోటారెడ్డి, సిఐ జి.వేణు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో బోల్తా

- ఒకరు మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

వేగంగా వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తాపడి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని జడదేవి బస్టాండ్ సమీపంలో 565 జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం చీరలదిన్నె గ్రామానికి చెందిన వారు ఆత్మకూరులో బేల్దారి పనులు చేసుకుంటూ ఉండగా పొదుపు డబ్బులు పడ్డాయి. వాటిని తీసుకొని వెళ్లండి అని కుటుంబ సభ్యులు తెలపగా ఆత్మకూరు నుండి ఆటోలో చీర్లదిన్నే వెళ్లే నేపథ్యంలో మార్గమధ్యలో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఆటోలో ఏడుగురు ప్రయాణించగా సయ్యద్ బీబి (35) అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన క్షతగాత్రులను పామూరు వైద్యశాలకు తరలించారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె భర్త ఉన్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

వైసిపి - జనసేనల మధ్య ఫ్లెక్సీ వార్

ప్రజాశక్తి-కావలి

జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్‌ను దత్త పుత్రుడు అంటూ సంబోధిస్తూ 175 నియోజకవర్గాల్లో పోటీ చేసే దమ్ముందా.. అంటూ రెచ్చగొట్టే విధంగా ఉన్న ఫ్లెక్సీ వల్ల ఇంతటి రాద్ధాంతం జరుగుతోంది. జనసేన నాయకులు అభ్యంతరాలు తెలుపుతూ ఫిర్యాదు చేసినా విధులపై కమిషనర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని జనసేన నాయకులు పేర్కొంటున్నారు. కమిషనర్ అక్షరాలను మూయించడం కానీ, ఫ్లెక్సీతో తొలగించకుండా కమిషనర్ సమస్యను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం బాధాకరమన్నారు. కమిషనర్ వల్ల పోలీసులకు జనసేన నాయకులకు కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఒక చిన్న విషయాన్ని గాలివానలా మారుస్తున్న కమిషనర్ పద్ధతులు మార్చుకోవాలని కొందరు పెద్దలు చర్చించుకుంటున్నారు.

100 రోజుల 'ఉపాధి' కల్పించాలి

ప్రజాశక్తి-కావలి రూరల్

నిరసన చేపడుతున్న మహిళలు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కరువు పని దినాలు 100 రోజులు పెట్టాలని కోరుతూ సోమవారం ఎంపిడిఒ ఎ వి మోహన్‌కు స్త్రీ విముక్తి సంఘటన మహిళా సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాట్లాడుతూ తుమ్మల పెంట, అన్నగారిపాలెం, చిన్న రాయుడుపాలెం పెద్దన్నట్టు, చిన్ననట్టు, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. ఒక్కొక్క గ్రామంలో సంవత్సరానికి ఒకటి లేదా రెండు వారాలు మాత్రమే పనులు పెడుతున్నారని అది కూడా ఒక వారానికి మాత్రమే డబ్బులు వచ్చాయని ఇంకొక వారానికి ఇంతవరకు డబ్బులు రాలేదన్నారు. గత రెండు మూడు నెలల నుండి ఈ గ్రామాల ప్రజలకు పనులు లేక ఖాళీగా ఉంటున్నారని తెలిపారు. వానలు పడితే గానీ ఈ గ్రామంలో వ్యవసాయ పనులు మొదలు కావు కాబట్టి ఈ లోపు ఉపాధి హామీ పథకం ద్వారా వరవ కాలువ, పంట కాలువ, పులుగు కాలువ, అలాగే శ్మశానాలు, ప్రహరీ గోడలు, ఉప్పు కాలువ, బుకింగ్ హోమ్ కెనాల్, ద్వారా ఉపాధి పనులు చేయవచ్చని తెలిపారు. కరోనా తర్వాత ఈ గ్రామాల ప్రజలకు తగినంత పనులు దొరకక పోవడంతో పలు ఇబ్బందులు పడుతు న్నారని కావున పై సమస్యలను పరిశీలించి ఉపాధి హామీ పథకం కింద ఈ గ్రామాల ప్రజలకు పని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ సీనియర్ నాయకులు బి.శ్రీనివాసరావు, నవయువ సంగం వరప్రసాద్, రైతు కూలీ సంఘం నుండి కే యానాదయ్య, గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

తొలగించిన ఓట్లపై కలెక్టర్ వెరిఫికేషన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రతి నియోజకవర్గంలో తొలగించిన ఓట్లను రాండంగా రీవెరిఫికేషన్ చేస్తున్నట్లు కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. ఓటర్ల జాబితా నుండి ఓటు తొలగించిన విషయమై క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరి నారాయణన్ సోమవారం ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలం పడమటిపాలెం గ్రామంలో, ఆత్మకూరు పట్టణంలోని 11వార్డు బలిజ వీధి లో పలుచోట్ల తనిఖీ చేశారు. జిల్లా ఎన్నికల అధికారిగా ఆత్మకూరు మండలం పడమటి పాలెం, ఆత్మకూరు పట్టణంలో చనిపోయిన, రెండు ఓట్లు నమోదయిన వారి ఓటు తొలగింపు, వేరే ప్రాంతాలకు నివాసం మార్చు కున్నవారి ఓటు తొలగించడంపై వాస్తవ పరిస్థితిని కలెక్టర్ వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు. జనవరి 6, 2022 నుండి 21.7.23 వరకు ఓటరు జాబితా నుండి ఓటు తొలగించిన వారి విషయమై ఇప్పటికే 5 నియోజక వర్గాలలో ర్యాండంగా తనిఖీ చేశామన్నారు. తొలగింపు ప్రక్రియ సక్రమంగా చేశారా లేదా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ఓట్లు తొలగించబడిన 10 మంది ఇళ్లకు వెళ్లి ప్రతి తనిఖీ చేస్తున్నామన్నారు. ఓటరు వివరాలు రికార్డులు భద్రంగా ఉంచాలని అధి కారులకు సూచించారు. కలెక్టర్‌వెంట ఆర్‌డిఒ ఎస్.కరుణకుమారి, తహశీల్దార్ నాగరాజు, ఆత్మకూరు డి.టి. రాజేష్ బాబు, సెక్రెటరీలు, విఆర్‌ఒలు, బిఎల్‌ఒలు, తదితరులున్నారు.

సంగంలో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-సంగం : మండలంలోని పడమటిపాలెం గ్రామంలో సోమవారం జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పర్యటించారు. ఓటరు జాబితా నుంచి ఓటర్ తొలగింపు విషయంపై క్షేత్రస్థాయిలో విచారించారు. ఈ సందర్భంగా మృతి చెందిన, డబుల్ ఎంట్రీ ఓటర్ తొలగింపు విషయంపై ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఓటు తొలగించే ముందు కుటుంబ సభ్యులకు తెలియజేశారా.. లేదా.. అని ఆరాదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు జిల్లాలో తొలగించిన ఓటర్లకు సంబందించి వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి నెల్లూరు వరకు వచ్చేందుకు ఆత్మకూరు ప్రాంత ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఆత్మకూరులో ఏర్పాటు చేశామన్నారు. తహశీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్‌లు అశోక్ కుమార్, ప్రవీణ్ కుమార్, విఆర్‌ఒ సప్తగిరి పాల్గొన్నారు.

పత్రం అందుకుంటున్న ఉపసర్పంచ్

ఉప సర్పంచ్‌గా మాధవ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి జలదంకి

మండలంలోని వేములపాడు పంచాయతీ ఉపసర్పంచ్‌గా పంది మాధవ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఎన్నికల అధికారి ఎంఇఒ శ్రీధర్ ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. మొత్తం 10మంది వార్డు సభ్యులకు గానూ ఆరుగురు హాజరయ్యారు. పోతల మస్తాన్ ఒకటవ వార్డు, వెలసిరి సుబ్బయ్య మూడవ వార్డు, నాగుల వరమ్మ ఎనిమిదవ వార్డు, పొట్లూరి ఆదిలక్ష్మమ్మ ఏడవ వార్డు, వేముల అంకమ్మ ఐదవ వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ సర్పంచ్ మాట్లాడుతూ తనకు సహకరించిన వార్డు సభ్యులకు, వైసిపి నాయకులు తొక్కోలు నారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చేవూరి జనార్దన్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వార్డు సభ్యులతో కలిసి మండల కన్వీనర్ చేవూరు జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పంచాయతీ అభివృద్ధికి తన వంతు సహాయం కావాలని జనార్థన్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి వైసిపి సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ చేవూరు జనార్దన్ రెడ్డి సూచనలతో వేములపాడు గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ బాబు, ఇఒపిఆర్‌డి కె.రామకష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, షేక్ అహ్మద్, విఆర్‌ఒ బాలకోటయ్య, సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఉపసర్పంచ్ ఎన్నిక

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని వేల్పులగుంట ఉప సర్పంచ్ ఎన్నిక సెప్టెంబర్ 4వ తేదీన ఏకగ్రీవంగా జరిగిందని సోమవారం ఎంపిడిఒ ఎం.భాస్కర్ తెలియజేశారు. ఈ మేరకు ఉప సర్పంచ్ ఎన్నిక ప్రిసీడింగ్ అధికారిగా కావలి యడవల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ. వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మండవ లక్ష్మిని ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎంపిడిఒ తెలియజేశారు.

పెన్షన్‌లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

నూతనంగా మంజూరైన వైఎస్ఆర్ పెన్షన్‌లను సర్పంచ్ ముట్టుకొందు లక్ష్మీనారాయణమ్మ పంపిణీ చేశారు. సోమవారం మండల పరిధిలోని ఆర్లపడియ పంచాయతీలో నూతనంగా 14 పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ పెన్షన్ వలస గ్రామాల వృద్ధులకు వికలాంగులకు ఓ మంచి వరమన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెన్షన్‌దారుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. అందులో భాగంగా పంచాయతీలో ఒంటరి మహిళలకు 7, వికలాంగులకు 3, వృద్ధుల పెషన్‌లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ దిలీప్, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేంద్ర, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పొదుపు మహిళల సొమ్ము స్వాహా..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిలకపాడు గ్రామ ధనలక్ష్మి మహిళా పొదుపు సంఘం గ్రూపు 12 సంవత్సరాల నుండి 10మంది మహిళ సభ్యులతో కొనసాగుతుంది. నేపథ్యంలో గ్రూపు సభ్యులకు, ఆ గ్రూపు లీడర్లకు తెలియపరచకుండా హౌసింగ్ రిజిస్ట్రేషన్ కోసం రూ.36వేల నగదును దారి మళ్లించి వేరే అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం, బ్యాంకు నందుగ్రూపు సభ్యులు, గ్రూప్ లీడర్ల ఫోర్జరీ సంతకాలతో గ్రూప్ అకౌంట్‌లోని నగదును 2022 జనవరి 21న దారి మళ్లించారని సభ్యులు వాపోయారు. జరిగిన ఘటనను అధికారులకు వివరించగా నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ సభ్యులు విఒఎను నిలదీయగా అంతా నా ఇష్టం అడగడానికి మీరెవరని ప్రశ్నించారు. బ్యాంక్ నుండి ప్రతి లోన్‌ను మంజూరు చేయించేది తాను, తాను లోన్లు మంజూరు కాకుండా ఆపగలనని విఒఎ అన్నారు. వైఎస్ఆర్ ఆసరా మొదలుకొని ప్రతి సంక్షేమ పథకం తన ద్వారానే రావాలి రాకుండా ఆపేస్తానంటూ దౌర్జన్యం చేస్తూ, గ్రూపు ఆవిర్భావం నుండి లోన్ తీసుకున్న ప్రతిసారి కమిషన్ తీసుకుంటుందని సభ్యులు తెలియజేశారు. బ్యాంక్‌లో పొదుపు జమ చేసే సమయంలో ఒక్కొక్క మహిళ దగ్గర రూ.100 నుండి రూ.200 నగదును కమిషన్ రూపంలో వసూలు చేస్తూ అధికార దుర్వినియోగాన్ని పాల్పడుతుందని ఆరోపించారు. అలాగే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అకౌంట్‌లలో సొమ్ము దారి మళ్లించి ఎవ్వరికి ఒన్ టైమ్ రిజిస్ట్రేషన్ చేయలేదని, ఇళ్లు కట్టుకోని వ్యక్తులకు ఒన్ టైమ్ రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని అధికారులను గ్రూపు సభ్యులు ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసి విఒఎపై చర్యలు తీసుకుంటామని ఎపిఎం బుజ్జమ్మ గ్రూపు సభ్యులకు హామీ ఇచ్చారు.

పింఛన్ అందజేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు

వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ... కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కొడవలూరు నూతన పింఛన్లు పంపిణీ చేశారు. తొలుత కొడవలూరులోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రసంగించారు. నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొడవలూరు మండలంలో నూతనంగా 350 మంది వద్ధులు, వితంతువులు, వికలాంగులు, పింఛన్లు అందించడం గొప్ప విషయమన్నారు. వలంటీర్లు, సచివాలయాల ద్వారా ప్రజల ఇంటి వద్దకే పాలన తెచ్చిన సిఎం దేశంలోనే లేరన్నారు. నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ చేస్తూ... అవినీతిరహిత పాలన అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు సిఎం వైఎస్ జగన్‌పై నమ్మకం పెరిగిందని, ఇదే నమ్మకంతో 2024లో మళ్లీ సీఎంగా గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు ఎలా అందించారో ప్రజలందరికీ తెలుసని, ప్రస్తుతం ఎవరి సిఫార్సు లేకుండా పింఛన్లు ఎలా అందుతున్నాయో గమనించాలన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి, నెల్లూరు ఎంపిగా తాను గెలిస్తే.. సిఎంగా జగన్ గెలిచినట్లేనని ఎంపి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అనంతరం నూతన పింఛన్లు మంజూరైన వారికి పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు బలవంతంగా పార్టీ మార్పించిన ఎంపీటీసీ ఉటుకూరు శేషమ్మకు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీ కండువా వేసి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు.

విరాళం అందజేస్తున్న దాతలు

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కోసం శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అంకమ్మ తల్లి , భక్తులు కలిసి ప్రతిష్టాత్మకంగా సెప్టెంబర్ 7వ తేదీన అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా దేవాలయం పున: నిర్మాణంనకు గంగవరపు వెంకట్రావు భార్య సునంద కుమార్తె లక్ష్మీ ప్రియ, కుమారుడు వెంకట సాయి శరత్ చంద్ర రూ.25,116 లను, బంగారం యంత్రంకు కుమ్మర రమణయ్య భార్య రంగమ్మ కుమారుడు కుమ్మర బ్రహ్మయ్య రెండు గ్రాముల బంగారం రూ.12500 లను సోమవారం అమ్మవారి సన్నిధిలో కానుకగా సమర్పించారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి , ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, మాలకొండయ్యలు ఉన్నారు.

పాము కాటుకు నాటువైద్యంతో ప్రాణాపాయం

పిపిసి వైద్యులు డాక్టర్ ఎం.వి.రమణయ్య

ప్రజాశక్తి-డెస్క్

పాము కాటుకు ఎలాంటి నాటు వైద్యం పనిచేయదనీ, ఆలస్యం చేయకుండా ఆసుపత్రులకు తీసుకెళ్తే ఎలాంటి ప్రాణాపాయం ఉండబోదని నెల్లూరు డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల సీనియర్ వైద్యులు, ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.రమణయ్య చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పాముకాటుకు గురైన తర్వాత వెంటనే గంటలోపు ప్రాథమిక్యం అందించాలని కోరారు. నాటువైద్యం పేరిట ఆలస్యం చేస్తే ఒంట్లోకి విషం ప్రవేశించి ప్రమాదకరమైనవైతే చనిపోయే ప్రమాదం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. పాముల్లో అన్నీ ప్రమాదకరమైనవి కావనీ, నాగు, కట్ల పాములు ప్రమాదకమైననీ, వీటి కాటుకు గురైతే ప్రాణాపాయం కూడా ఉంటుందన్నారు. విషం శరీరంలోకి పాకకుండా నియంత్రించే ఏర్పాట్లు చేయొచ్చునంటున్నారు. కాటు వేసింది ప్రమాదకమైందా? కాదా? అనేది రోగి లక్షణాలను బట్టి ఇట్టే తెలుసుకోవచ్చునన్నారు. సంఘటన జరిగిన తర్వాత ఆలస్యం చేయకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఏటేటా ఖరీఫ్, రబీ సీజన్లలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పాముకాటు బాధితులు రోజురోజుకూ వందల్లో పెరిగిపోతుంటారు. నాగు పాము చాలా పెద్దదని, దాని విషం అన్నింటికంటే ప్రమాదకరమైనదని చాలామంది అనుకుంటారనీ, దానికంటే కట్ల పాము ప్రమాదకమైందన్నారు. నాగుపాము కంటే సైజులో చాలా చిన్నదైనా దరిదాపుగా 16 రెట్లు విషం ఎక్కువగా ఉంటుందన్నారు. కట్ల పాము కాటులో ఇంకొక ప్రమాదం కూడా దాగుందన్నారు. పెద్దగా నొప్పి లేకపోవడం గమనించాలన్నారు. పాము కంటే తేలు ప్రమాదకరమైందన్నారు. ఎందుకంటే పాము విషానికి విరుగుడు మందుందన్నారు. తేలు విషానికి మందులేదన్నారు. ఆలస్యం చేయకూడదనీ, ప్రాథమిక వైద్యం చాలా ముఖ్యమన్నారు. తేలు కుట్టినప్పుడు వచ్చే నొప్పిని తగ్గించు కోవడం అందులో ప్రధానమన్నారు. భరించలేనంత తీవ్రంగానూ, చెప్పనలవి కాని విధంగా ఉంటుందన్నారు. నొప్పిగా, తిమ్మిరిగా, పైకి పాకినట్టుగా ఉంటుందన్నారు. సాధారణంగా నొప్పికి వాడే సూది మందుకు ఈ నొప్పి జవాబు చెప్పదన్నారు. చల్లటి కాపటంతో ఈ నొప్పిని చాలావరకు తగ్గించుకోవచ్చునన్నారు. పాముకాటైనా, తేలు కుట్టినా పిహెచ్‌సిలలో ప్రాథమిక వైద్యం, ఆ తర్వాత ఆసుపత్రుల్లో డాక్టర్ ద్వారానే మిగిలిన వైద్యం చేయించుకోవా లన్నారు.

మాట తప్పిన సిఎం జగన్

నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కోవూరు

ఎన్నికలు ముందు కోవూరు నియోజకవర్గంలో పర్యటన చేసినప్పుడు చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని సిపిఎం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరుగుతున్న సిపిఎం ధర్నాలో భాగంగా కోవూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ పద్మజకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎస్‌కె బాబు మాట్లాడుతూ, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కోవూరు చక్కెర కర్మాగారన్ని పునరుద్ధరణ చేపట్టి కార్మికుల, రైతులు జీవితాన్ని నిలపెడతనని చెప్పిన మాటలను ఈరోజు గాలికొదిలేశారన్నారు. షుగర్ ఫ్యాక్టరీ ని అమ్ముకోవాలని ప్రయత్నం చేయడంపై అధికార పార్టీకి ప్రజలు పట్ల చిత్త శుద్ధి లేదన్నారు. అదే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకవిధానాల వల్ల, నిత్యావసర సరుకులు ధరలు పెరిగి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఇవన్నీ సిపిఎం పరిగణలోకి తీసుకొని రాష్ట్ర వ్యాపతంగా ప్రభుత్వంకు తెలిసే విదంగా ధర్నా కార్యక్రమాన్ని అన్ని మండలాల్లో చేపట్టామన్నారు. ఇలాంటి సమస్య లు కోవూరు నియోజకవర్గం, లో కలుజు నిర్మాణం, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియాలకు వైసీపీ పాలకులు హస్తం ఉందన్నారు. అవినీతి అక్రమాలకు ఆజ్యం పోస్తున్నా రన్నారు. కార్యక్రమంలో బుజ్జయ్య, విజయభాస్కర్, వెంకటేశ్వర్లు, హరి, ఎస్‌కె కాలేషా, కరీముల్లా, గోవర్ధన్, లీలమ్మ సుబ్రహ్మణ్యం, శీనయ్య, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త బ్రిడ్జి నిర్మాణానికి జెసికి వినతి

ప్రజాశక్తి -నెల్లూరు

స్థానిక మూలపేట ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవాలయం దగ్గరగా గల బ్రిటిష్ కాలం నాటి పురాతన బ్రిడ్జిని వెంటనే వెడల్పు చేయాలని కోరుతూ సిపిఎం, సిఐటియు నాయకులు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం స్పందన కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక సిపిఎం, సిఐటియు నాయకులుఈ బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి మీదుగానే, పొట్టేపాలెం గ్రామం, కొళ్లపూడి గ్రామం, నరసింహాపురం ,ములుమూడి సౌత్ మోపూరు, ఎల్లంటి ,వరదాపురం, పొదలకూరుకు ఈ బ్రిడ్జి మీదుగానే హెవీ వెహికల్స్, పలు వాహనాలు ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణిస్తాయన్నారు. ఈ బ్రిడ్జి రోడ్ ద్వారానే జొన్నవాడ రేవు మార్గం ద్వారా జొన్నవాడ కామాక్షమ్మ టెంపుల్ మీదుగా, పెనుబల్లి, బుచ్చికి, నేరుగా ఎన్ బిబి రోడ్డుకు కనెక్ట్ అవుతుందన్నారు. ఈ రోడ్డు ద్వారానే కోవూరు నియోజకవర్గానికి కూడా వాహనాల రాకపోకలు సంబంధం ఏర్పడుతుందన్నారు. ఈ బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి చాలా సమస్యలతో ఉందన్నారు.ఏ రోజైనా కూడా బ్రిడ్జి కూలిపోవచ్చును, దీనికి తోడుగా ఈ బ్రిడ్జి చుట్టుపక్కల రోడ్డు ఆక్రమణకు గురికావడంతో ట్రాఫిక్ కు తీవ్రఅంతరాయం కలుగుతుందన్నారు ఈ విషయంపై ట్రాఫిక్ ఉన్నత అధికారులకు ,నెల్లూరు మున్సిపల్ ఉన్నతాధికారులకు, సంబంధిత (ఆర్ అండ్ బి)అధికారులకు తెలిసి కూడా ఏమి పట్టినట్టు వ్యవహరించడం చాలా బాధాకర మైన విషయమన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి నూతన బ్రిడ్జి నిర్మాణం జరగాలని, చుట్టుపక్కల ఉన్న ఆక్రమణలన్ని తొలగించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి పై సమస్యను తెలియజేశారు. పై సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని జెసి నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ సిపిఎం కార్యదర్శి బత్తల కష్ణయ్య, 41 డివిజన్ పార్టీ నాయకులు జయ ప్రకాష్, సీనియర్ నాయకులు ఎం.నాగేశ్వరరావు, శ్రీని వాసులు, సిఐటియు ఆటో కార్మికులు, మహిళలు, స్థానికులు, అందరూ పాల్గొన్నారు.

జెసికి వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి

పేదలందరికీ గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలి

ప్రజాశక్తి-కోవూరు:కేంద్ర ప్రభుత్వం ఉజ్వల గ్యాస్ యోజన వినియోగదారులకు ప్రకటించిన రూ.400 రాయతీనీ గ్యాస్ వినియోగదారులు అందరికీ వర్తింప చేయాలని టిడిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎల్పిజి వినియోగదారులు కోటి యాభై లక్షల మంది ఉంటే వారిలో ఉజ్వల పథకం కింద 5.1 లక్షలు మంది మాత్రమే ఉన్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.400 తగ్గింపు కేవలం 3.4 శాతం మందికి మాత్రమే ప్రయోజనం కలుగుతుందన్నారు.2014లో గ్యాస్ సిలెండర్ ధర రూ.410 ఉంటే నేడు రూ.1150 కి చేరింది. ఎన్‌డిఎ పాలనలో గ్యాస్ ధర మూడు రెట్లు పెరిగిందన్నారు. .చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దీపం పథకం కింద 32 లక్షలు కనెక్షన్లు ఇచ్చారన్నారు. .తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, ఏడాదికి ప్రతి కుటుంబానికీ మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తా మన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.400 తగ్గింపు కేవలం రాష్ట్రంలో 3.4 శాతం మందికి మాత్రమే వర్తిస్తుం దన్నారు. కేవలం 3.4 శాతం మందికే ప్రయోజనం కలుగుతుందన్నారు.

మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్‌సి వర్గీకరణ బిల్లు పెట్టాలి...

ప్రజాశక్తి-నెల్లూరు:ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్యచరణలో భాగంగా......ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ అంబేద్కర్ భవన ంలో విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలోనే ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని....మేము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు వర్గీకరణ చేయకుండా మాదిగలను నమ్మించి మోసం చేస్తుందని మండి పడ్డారు అదేవిధంగా ప్రతి పక్షంలోని కాంగ్రెస్ పార్టీ తక్షణమే వర్గీకరణ పై తమ వాణి వినిపించాలని రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న అధికార ప్రతి పక్ష పార్టీలు తక్షణమే వర్గీకరణ పై స్పందించాలన్నారు. లేదంటే మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్‌గా గోసాల సుధాకర్, మాదిగ జిల్లా కో కన్వీనర్‌గా సూరిపాక ఉదయ్ కష్ణ మాదిగ, జిల్లా కో కన్వీనర్‌గా తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, కో కన్వీనర్‌గా నక్కిబోయిన గంగాధర్ మాదిగ, కోళ్లగట్ల చందు మాదిగలను ఎన్నుకున్నారు.

టీచర్స్ డే శుభాకాంక్షలు
HAPPY Teacher's DAY
ఉదయగిరి మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎ. మాలకొండయ్య
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయబృందం - Z.P.P. హైస్కూల్
గడ్డంవారిపల్లి గ్రామం, ఉదయగిరి మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మర్రిపాడు మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు మరియు అధ్యాపకులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం
ఎ.పి.మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్
6వ తరగతి నుండి ఇంటర్ వరకు (ఇంగ్లీషు మీడియం)
నందవరం గ్రామం, మర్రిపాడు మండలం

టీచర్స్ డే శుభాకాంక్షలు
Happy Teacher's Day
మర్రిపాడు మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
సిహెచ్. శ్రీనివాసులు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయబృందం - Z.P.P. హైస్కూల్ మరియు స్కూల్ కాంప్లెక్స్ నందవరం గ్రామం, మర్రిపాడు మండలం

టీచర్స్ డే శుభాకాంక్షలు
మర్రిపాడు మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఉపాధ్యాయ బృందం
Z.P.P. హైస్కూల్
చిలకపాడు గ్రామం
మర్రిపాడు మండలం
జి. శ్రీనివాసులు
ప్రధానోపాధ్యాయులు

టీచర్స్ డే శుభాకాంక్షలు
మర్రిపాడు మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎం. సుధాకర్
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయ బృందం - Z.P.P. హైస్కూల్
చుంచులూరు గ్రామం, మర్రిపాడు మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉదయగిరి మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
HAPPY Teachers DAY
ఎం.వెంకటేశ్వర్లు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయ బృందం - S.G.K.C.S.Z.P.P. హైస్కూల్
గండిపాళెం గ్రామం, ఉదయగిరి మండలం

ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు
DEAR TEACHER HAPPY TEACHER'S DAY WE WISH YOU GOOD LUCK
ఎ.ఎస్.పేట మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎం.వి.ఎస్.ఎస్.శ్రీధర్
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయ బృందం
Z.P.P. హైస్కూల్, ఎ.ఎస్.పేట.

HAPPY TEACHER'S DAY
ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు
ఉదయగిరి మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎస్.నూర్జహాన్
ప్రధానోపాధ్యాయురాలు
ఉపాధ్యాయ బృందం - Z.P.P. హైస్కూల్
వెంగళరావు నగర్ గ్రామం, ఉదయగిరి మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
SRI LAKSHMI E.M. HIGH SCHOOL NELLORE
శ్రీ లక్ష్మి ఇంగ్లీషు మీడియం హైస్కూల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
రంగనాయకులపేట, నెల్లూరు.సెల్: 0861-2344640, 92464 24256

ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు
HAPPY TEACHER'S DAY
ఉదయగిరి మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
టి. రమణయ్య, ప్రధానోపాధ్యాయులు
M.P.P. స్కూల్, G. చెర్లోపల్లి గ్రామం, ఉదయగిరి మండలం

టీచర్స్ డే శుభాకాంక్షలు
WORLD Teacher's Day
ఉదయగిరి మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
టి. విజయ కుమార్
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయబృందం - Z.P.P. హైస్కూల్
అప్పసముద్రం గ్రామం, ఉదయగిరి మండలం

ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు
HAPPY Teacher's DAY
ఉదయగిరి మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఉపాధ్యాయ బృందం
Z.P.P. హైస్కూల్
బిజ్జంపల్లి గ్రామం, ఉదయగిరి మండలం

టీచర్స్ డే శుభాకాంక్షలు
సీతారామపురం మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఉపాధ్యాయ బృందం
Z.P.P. హైస్కూల్
సీతారామపురం

టీచర్స్ డే శుభాకాంక్షలు
HAPPY Teacher's DAY
మర్రిపాడు మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఉపాధ్యాయ బృందం
Z.P.P. హైస్కూల్
పొంగూరు గ్రామం, మర్రిపాడు మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
HAPPY Teachers DAY
మర్రిపాడు మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఉపాధ్యాయబృందం - Z.P.P. హైస్కూల్
మర్రిపాడు గ్రామం - మర్రిపాడు మండలం